# రవాణా విద్య

1. **కింది వాటిలో ట్రాఫిక్ నేరం కానిది?**

ఎ) రోడ్డును ఉపయోగించేటపుడు ట్రాఫిక్ సిగ్నల్‌ను లక్ష్యపెట్టక వెళ్లడం

బి) మోటారు వాహనాలు నిర్ణీత వేగాన్ని పాటించడం

సి) వాహనాలను నిలపకూడని ప్రదేశంలో వాటిని నిలపడం

డి) ఒకే దిశలో వెళ్లవలసిన రోడ్ల మీద, మోటారు వాహనాలు రెండో దిశలో వెళ్ళడం

2. **కింది వాటిలో రహదారి భద్రతా ప్రతిజ్ఞలో లేనిది?**

ఎ) అపరిచిత వ్యక్తులతో రహదారులపై మాట్లాడను

బి) పెంపుడు జంతువులను రోడ్లపై తిరగనివ్వను

సి) వికలాంగులను రోడ్లను దాటించడంలో సహాయపడతాను

డి) అల్లర్లు జరుగుతున్న రహదారులపై ప్రయాణించి ఆ అల్లర్లను అరికడతాను

3. **మన దేశంలో అతి పొడవైన జాతీయ రహదారి**

ఎ) 5వ నెంబర్ జాతీయ రహదారి బి) 7వ నెంబర్ జాతీయ రహదారి

సి) 9వ నెంబర్ జాతీయ రహదారి డి) 1వ నెంబర్ జాతీయ రహదారి

4. **7వ నెంబర్ జాతీయ రహదారి ఎక్కడ నుంచి ఎక్కడి వరకు ఉంటుంది?**

ఎ) వారణాసి – కన్యాకుమారి బి) కలకత్తా – బెంగళూరు

సి) జమ్మూ – కొచ్చి డి) గ్యాంగ్‌టాక్ – పుదుచ్చేరి

5. **పాదాచారులు రోడ్డు దాటడానికి ఉపయోగించే ప్రదేశం?**

ఎ) ఫుట్‌పాత్ బి) జీబ్రాక్రాసింగ్

సి) T-జంక్షన్ డి) డివైడర్

6. **ఒక రోడ్డును మరొక రోడ్డు లంబంగా వచ్చి కలిసే ప్రదేశం?**

ఎ) ముంజేయి కూడలి బి) Y-జంక్షన్

సి) T-జంక్షన్ డి) X-రోడ్డు

7. **అన్ని దిక్కుల నుంచి వచ్చే రోడ్లు ఇక్కడ కలుస్తాయి?**

ఎ) జీబ్రాక్రాసింగ్ బి) సబ్ వే

సి) X-రోడ్ డి) ట్రాఫిక్ ఐలాండ్

8. **వాహనాల నుంచి విడుదలయ్యే పొగలో వాతావరణ కాలుష్యానికి కారణమయ్యే అంశం?**

ఎ) నైట్రోజన్ బి) ఆక్సిజన్

సి) నికోటిన్ డి) కార్బన్‌మోనాక్సైడ్

9. రద్దీ ఉన్న నగరాలలో భూగర్భ మార్గాలు వేసి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. వాటిని ఏమంటారు?

ఎ) ట్రాఫిక్ ఐలాండ్ బి) సబ్‌వేలు

సి) ఫ్లైఓవర్లు డి) ఎక్స్‌లేటర్లు

10. రోడ్డును రెండు సమభాగాలుగా విభజించే మధ్య విభజన రేఖలు ఏ రంగులతో ఉంటాయి?

ఎ) తెలుపు, నలుపు బి) తెలుపు, ఎరుపు

సి) తెలుపు, పసుపు డి) తెలుపు, ఆకుపచ్చ

11. పలు మార్గాల కూడలి (Multiple Junction) అని దీనిని పిలుస్తారు?

ఎ) ట్రాఫిక్ ఐలాండ్ బి) WYE - జంక్షన్

సి) TEE - జంక్షన్ డి) X - జంక్షన్

12. ట్రాఫిక్ నినాదం కానిది?

ఎ) ఫుట్‌పాత్ మీ కోసం – రోడ్డు మీ వాహనాల కోసం

బి) డివైడర్‌ల నుంచి రోడ్డు దాటండి – ప్రమాదాలను నివారించండి

సి) ట్రాఫిక్ నిబంధలను పాటించండి – మీ గమనాన్ని సురక్షితంగా చేరండి

డి) వేగం కన్నా ప్రాణం మిన్న

13. వాహనాలను జాగ్రత్తగా నడపాల్సిన ప్రదేశం?

ఎ) ఫుట్‌పాత్ బి) ముంజేయి కూడలి

సి) జీబ్రాక్రాసింగ్ డి) ట్రాఫిక్ ఐలాండ్

14. ''ప్రయాణానికి సిద్ధం కమ్ము'' అని తెలిపే వెలుగుతున్న బల్బు ఏ రంగులో ఉంటుంది?

ఎ) తెలుపు బి) ఎరుపు

సి) పసుపు డి) ఆకుపచ్చ

15. రవాణా నిర్వహణ చాలా వరకు దేనిపై ఆధారపడి ఉంటుంది?

ఎ) రోడ్డు భద్రతా బి) రోడ్డు నిర్వహణ

సి) వాహనాల నియంత్రణ డి) రవాణా విద్య

## సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) ఎ 5) బి 6) సి 7) డి 8) డి 9) బి
10) సి 11) ఎ 12) బి 13) సి 14) సి 15) డి